మార్పు కోసం ...
# మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL
జిల్లాల సమాహారం
03 ఆదివారం, డిసెంబర్ 2023
పేజీలు :04

# ముస్తఫాపూర్ గ్రామ రైతు ఆందోళన

## కల్వర్టు నిర్మాణం చేపట్టాలని మందు డబ్బుతో రోడ్డుపై బైఠాయింపు

**భీమదేవరపల్లి డిసెంబర్ 02, (మరో ఉదయం):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రోడ్డు నిర్మాణంలో భాగంగా కల్వర్టు నిర్మించాలని ఓ రైతు మందు డబ్బాతో రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగిన ఘటన మండలంలోని ముస్తఫాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామం నుండి కొత్తకొండ గ్రామానికి నూతన రహదారి నిర్మాణం గత కొన్ని రోజులుగా జరుగుతుంది. కాగా మండలంలోని ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన ఏనుగు సుధాకర్ రెడ్డి తన వ్యవసాయ పొలం వద్ద కల్వర్టు నిర్మాణం చేపట్టాలని గత కొన్ని రోజులుగా కాంట్రాక్టు నిర్వాహకులకు చెప్పుకుంటూ వచ్చారు. దీంతో కల్వర్టు నిర్మాణం చేపట్టకపోవడంతో శనివారం పురుగుల మందు డబ్బాతో రోడ్డుపై బైఠాయించి, రోడ్డు పనులను ఆపాలంటూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఏనుగు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తన వ్యవసాయ పొలం వద్ద గతంలో కల్వర్టు ఉండేదని,రోడ్డు నిర్మాణంలో కల్వర్టు నిర్మాణం చేపట్టకపోతే తన వ్యవసాయ పొలం నీటిలో మునిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డును సుమారు 4 మీటర్ల వరకు ఎత్తు పెంచితే పంట పొలాల్లో నీళ్లు నిలిచే ప్రమాదం ఉందని, కల్వర్టుల నిర్మాణం చేపడితే పంట పొలాలలో నీరు కిందికి వెళ్తాయని తెలిపారు. గత కొన్ని రోజుల నుండి కల్వర్టు నిర్మాణం చేపట్టాలని సంబంధిత కాంట్రాక్ట్ నిర్వాహకులకు చెప్పిన పట్టించుకోవడంలేదని మండిపడ్డాడు. కల్వర్టు నిర్మాణం చేపట్టకుంటే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటానని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని తన సమస్యను ఆర్ అండ్ బి ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.





# బ్యాలెట్ బాక్స్ లో నేతల భవిత్యం మరికొద్ది గంటల్లో నేడు...!!



- ✓ ఎవరికి వారే గెలుపు దీమాలో అభ్యర్థులు..
- ✓ నేడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కౌంటింగ్ కు ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా యంత్రాంగం..

**తాడ్వాయి (మరో ఉదయం):**

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఉమ్మడి జిల్లాలో అసక్తికరంగా మారనున్నట్లు తెలుస్తుంది. గురువారం జరిగిన ఓటింగ్ కు సంబంధించిన ఈవీఎం మిషన్లను ఇప్పటికే అధికారులు స్ట్రాంగ్ రూములకు తరలించి గట్టి భద్రత ఏర్పాట్లు చేసి మూడు అంచేల భద్రతను కట్టుదిట్టం చేశారు.ఉమ్మడి జిల్లాలోని 12 నియోజకవర్గాలకు సంబంధించిన ఫలితాలను నేడు జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ కౌంటింగ్ కు ఏర్పాట్లు చేశారు.సిబ్బంది ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఇప్పటికే ఎన్నికల ఫలితాలపై ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు రకరకాలుగా ఉండడంతో అధికార పార్టీ అభ్యర్థులతో పాటు ముఖ్య నాయకులు,కార్యకర్తలు, టెన్షన్ నెల కొంది. బాక్సులలో అభ్యర్థుల భవిష్యం నేడు మరికొద్ది గంటల్లోనే గెలుపు ఓటములుపై జిల్లాలో ఆసక్తికర చర్చ కొనసాగుతుంది.

### ఎవరికి వారే గెలుపు దీమలో అభ్యర్థులు..

అసెంబ్లీ ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు ఎవరికి వారే గెలుపు దీమాను వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో అధికార



పార్టీపై వ్యతిరేకత ఉందని కాంగ్రెస్ గాలివీస్తుందని ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఫలితాలు కూడా మా పార్టీకే అనుకూలంగా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అభ్యర్థులు,నాయకులు, కార్యకర్తలు గట్టి ధీమాతో ఉన్నారు.అధికార పార్టీ అభ్యర్థుల సైతం నాయకులు,కార్యకర్తలు వచ్చేది తమ ప్రభుత్వమేనని బిఆర్ఎస్ పార్టీ కి మెజార్టీ స్థానాలు తమ పార్టీకి వస్తాయని అంటున్నారు.దీనిపై మరికొద్ది గంటల్లోనే ఉత్కంఠకు తెరపడనుంది.

## కాంగ్రెస్ గెలుపు కొరకు కష్టపడ్డ

# ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు..

### భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు..

**రేగొండ డిసెంబర్ 2 (మరో ఉదయం):**

భూపాలపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు కొన్ని నెలలుగా ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి, పగలనక, రాత్రనక కష్టపడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు నిరంతరం శ్రమించి, సహకరించిన ప్రతి ఒక్కరికీ, పేరుపేరునా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఈరోజు(శనివారం) భూపాలపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, టిపిసిసి సభ్యుడు చల్లూరి మధు, వైఎస్ఆర్టీపి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ ఇతర ముఖ్య నాయకులతో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గండ్ర సత్యనారాయణ రావు గారు పాల్గొన్నారు.అనంతరం సత్తన్న మాట్లాడుతూ,తెలంగాణ ఎన్నికలకు సంబంధించిన ఎగ్జిట్ పోల్స్ లో ఎక్కువ సంస్థలు కాంగ్రెస్ కే పట్టం కట్టాయని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో ఘన విజయం సాధించి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందన్నారు.గడిచిన పదేళ్లుగా అడుగడుగునా అణచివేతలు, దాడులు, కేసులకు వెరవకుండా కాంగ్రెస్ చేసిన పోరాటంలో మీరంతా ప్రజల పక్షాన నిటారుగా, నికార్సుగా నిలబడ్డారని ఆయనఈ సందర్భంగా కొనియాడారు. మీరు పడిన కష్టం, శ్రమ వృథా కాలేదన్నారు. భూపాలపల్లిలో కూడా కాంగ్రెస్ పార్టీయే భారీ మెజారిటీతో గెలువబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక్కడ కొంతమంది ప్రభుత్వ అధికారులు బీఆర్ఎస్ పార్టీకి ఏజెంట్ గా పనిచేస్తున్నారని, వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలేదిలేదన్నారు. అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలే.. కానీ, ఏకపక్షంగా వ్యవహరించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం సరైన పద్ధతి కాదని జి ఎస్ ఆర్ అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, పట్టణ కౌన్సిలర్లు కురిమిళ్ళ రజిత - శ్రీనివాస్, ముఖ్య నాయకుడు క్యాతం సాంబమూర్తి తదితరులుపాల్గొన్నారు.



## ఎన్నికల కౌంటింగ్ రోజు వైన్స్ బందుతో...

# వైన్ షాపుల రద్దీ..

**రేగొండ,డిసెంబర్ 2, (మరో ఉదయం):**

నేడు ఎన్నికల కౌంటింగ్( ఆదివారం) ఉండడంతో వైన్ షాపులు బంద్ అవుతున్న నేపథ్యంలో కొత్తగా ప్రారంభించిన వైన్ షాపులు జనంతో ఎక్కిరిసిపోతున్నాయి. నవంబర్ 30 వరకు పాత షాపుల యజమానులుకొనసాగించగా, డిసెంబర్1 నుంచి కొత్త షాపు యజమానులు శుక్రవారమే ప్రారంభించారు. కొత్తగా ప్రారంభించిన షాపు యజమానులు పాత భవనాలను అద్దెకు తీసుకొని క్రయ విక్రయాలు చేస్తున్నారు. ఎన్నికలవేళ పాత షాప్ యజమానులు ఉన్న స్టాకును పూర్తి చేసుకున్నారు. దానితో కొత్త షాప్ ల యజమానులు ప్రారంభించిన మొదటి రోజు సరుకు కొరత ఏర్పడడంతో, శనివారం స్టాక్ రావడంతో మందుబాబులు మందు కొనుగోలుకు ఎగబడ్డారు. దానితో షాపు ముందు మందుబాబుల రద్దీ, ద్విచక్ర, కార్లు, ట్రాక్టర్లు రహదారిపై రేగొండ నుంచి చిట్యాల వైపు వెళుతుండగా పార్కింగ్ ను మరి పించాయి. ఆదివారం షాపులు బంద్ అవుతున్న వేళ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలతో పాటు మందుబాబులు ఒక్కసారిగా సాయంత్రం ఐదు గంటల లోపు రావడంతో రేగొండ టూ చిట్యాల వెళ్లే వాహనదారులు పలు అవస్థలు పడ్డారు. గతంలో కూడా పాత హెూల్సేల్ వైన్ షాప్ ను మార్చాలని డిమాండ్ చేసిన, అదే పాత షాపులో కొత్త షాపు ఏర్పాటు చేసి నిర్వహించడంతో ఎప్పుడు ఇలాంటి ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది అని షాపు పక్కల ఉన్న పలు కుటుంబాలు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. షాపు ప్రారంభం సంవత్సరం నుంచి నేటి వరకు అదే కొనసాగుతుండడంతో గతంలో మహిళా కూలీలు, పలు కుటుంబాల సభ్యులు, వాహనదారులు ఆందోళనలు చెందారనే విషయం తెలిసిందే. కొత్త షాపు యజమానులు వాహనాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా షాపును నిర్వహించుకుంటామని అద్దెకు తీసుకున్నట్లు తెలిసింది. గతంలో కూడా పోలీసులు షాపులో ముందు పార్కింగ్ ద్విచక్ర వాహనాలు కారులు ఉండకుండా చూడాల్సిన బాధ్యత ఉందని హెచ్చరించిన, కొత్తగా ప్రారంభించిన షాపు ముందు పదుల సంఖ్యలో వాహనాలను మందుబాబులు నిలిపివేయడంతో సాయంత్రం నుంచి గంట వరకు రద్దీ అలాగే కొనసాగడంతో, మందు బాబుల సంఖ్య గంట గంటకు వైన్స్ బందు అవుతాయని ఉమ్మడి మండలాలలో కొత్త షాపుల వద్ద రద్దీ ఏర్పడింది. దొరక కొత్తపల్లి మండల కేంద్రంలో ప్రారంభించిన షాపు కూడా రేగొండ టు అబ్బాపూర్ వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉ ండడంతో అక్కడ కూడా పార్కింగ్ను తలపిస్తున్నాయి. ఏది ఏమైనా బ్రా%శీ%ధీ షాపు






యజమానులు రహదారి పక్కన ఏర్పడే ఏర్పాటు చేయకుండా వేరే దగ్గరలో షాపులు ఏర్పాటు చేసుకుంటే అభ్యంతరం లేదని ఉ మ్మడి మండలాల ప్రజలు మందుబాబులు, మహిళలు, వాహనదారులు కోరుతున్న దృష్ట్యా ఎక్సైజ్ అధికారులు పోలీస్ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఉమ్మడి మండలాల ప్రజలు కోరుతున్నారు.

# ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం

### -జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి -కౌంటింగ్ ఏర్పాట్ల పై వివరణ

**ములుగు, డిసెంబర్ 02, (మరో ఉదయం):**


ఆదివారం జరిగే ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మూడవ రాండమైజేషన్ ఆఫ్ పోలింగ్ ఆదివారం ఉదయం 5 గంటలకు అబ్జర్వర్, రిటర్నింగ్ అధికారి సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని, శనివారం రెండవ దఫా శిక్షణ అందజేయడం జరిగిందని, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు మైక్రో అబ్జర్వర్లకు కౌంటింగ్ ప్రక్రియపై శిక్షణ ఇచ్చామని అన్నారు. ములుగు నియోజకవర్గం సంబంధించి కలెక్టరేట్ ఆవరణంలోని ఈవీఎం గోడౌన్ వద్ద ఇప్పటికే పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందని, కౌంటింగ్ హాల్ యందు సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని, ఎన్నికల సంఘం సూచించిన నిబంధనల మేరకు 14 టేబుల్స్ పైన లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుందని, అదనంగా పోస్టల్ బ్యాలెట్ ను లెక్కించడానికి ఒక కౌంటింగ్ టేబుల్ ఏర్పాటు ఉంటుందని, ప్రతి ఒక టేబుల్ కు ఒక కౌంటింగ్ ఏజెంట్ ఉంటారని, వారికి ఆర్ ఓ ద్వారా గుర్తింపు కార్డ్ లు అందజేయడం జరిగిందని వివరించారు. ప్రతి టేబుల్ కు ఒక సూక్ష్మ పరిశీలకుడు, ఒక కౌంటింగ్ సూపర్ వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్ ఉంటారని అన్నారు. సెక్యూరిటీ పరిశీలన అనంతరం ఉదయం 7 గంటలకు లోపలికి అనుమతించ బడతారని, అబ్జార్వర్, ఆర్ఓ లు తప్ప ఎవరికీ కౌంటింగ్ హల్ లోకి మొబైల్ ఫోన్ అనుమతి ఉండదని, బయట ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మొబైల్ ఫోన్ డిపాజిట్ కౌంటర్ వద్ద అందజేసి లోపలికి రావాల్సి ఉంటుందని, పెన్ పెన్సిల్ పేపర్ తప్ప ఏమి కుడా కౌంటింగ్ సెంటర్ లోకి అనుమతించ బడవని, భద్రతకు సంబంధించి పోలీస్ వారి సహకారంతో మూడు అంచెల భద్రత ఏర్పాటు చేయబడిందని తొలి అంచెలో భాగంగా కార్లు, వాహనాలు అక్కడే పార్క్ చేయాల్సి ఉంటుందని, రెండవ అంచెలో స్టేట్ ఆర్మ్డ్ ఫోర్స్ (రాష్ట్ర బలగాలు) ఏర్పాటు ఉంటుందని, ఇక సెల్ ఫోన్ ఉందా లేదా తనిఖీ జరుగుతుందని ఎలాంటి వస్తువులు వెంట తీసుకువెళ్లడం లేదు అని ధృవీకరణ జరిగిన తర్వాతే అనుమతిస్తారని, మూడో అంచెలో కేంద్ర బలగాలు (సెంట్రల్ రిజర్వ్ ఫోర్స్) వారు కూడా తనిఖీ చేసిన తర్వాత లోపలికి అనుమతించ బడుతారని అన్నారు. ఉదయం 5 గంటలకు అబ్జార్వర్, అభ్యర్థుల సమక్షంలో స్ట్రాంగ్ రూం తెరవడం జరుగుతుందని, ఉ.8 గం.లకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు మొదలవుతుందని, తదుపరి తొలి రౌండ్ లెక్కింపు ప్రారంభం అవుతుందని, అనంతరం రౌండ్ ల వారిగా లెక్కింపు జరుగుతూ ఫలితాలు ఆర్ఓ ధృవీకరణ (సంతకం) ద్వారా మీడియా కు అందజేయబడతాయని, జిల్లాపరిదిలోని ములుగు నియోజక వర్గానికి 22 రౌండ్ ల లెక్కింపు జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట ఆర్ఓ అంకిత్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, ఎన్నికల అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఓట్ల లెక్కింపు కు సర్వం సిద్ధం...



## -వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ ప్రావీణ్య...
## -కౌంటింగ్ ఏర్పాట్ల పై వివరణ...





**వరంగల్ జిల్లా బ్యూరో డిసెంబర్ 02, (మరో ఉదయం):**

ఆదివారం (నేడు) జరిగే ఓట్ల లెక్కింపు కు సర్వం సిద్ధం చేసినట్లు వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు.ఈ సందర్భం గా డి ఈ ఓ మాట్లాడుతూ సిబ్బందికి మూడవ రాండమైజేషన్ ఆఫ్ పోలింగ్ ఆదివారం ఉ.5 గం.లకు అబ్జర్వర్లు, రిటర్నింగ్ అధికారుల సమక్షం లో నిర్వహించడం జరుగుతుందని, శనివారం రెండవ దఫా శిక్షణ అందజేయడం జరిగిందని, కౌంటింగ్ సూపర్వైజర్లు కౌంటింగ్ అసిస్టెంట్లు మైక్రో అబ్జర్వర్లకు కౌంటింగ్ ప్రక్రియపై శిక్షణ ఇచ్చామని అన్నారు. వరంగల్ (తూర్పు), నర్సంపేట, వర్ధన్నపేట నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ హాల్ లను ఎనుమాముల మార్కెట్ లోని గోడౌన్ నెం 17 వద్ద ఇప్పటికే పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందని, కౌంటింగ్ హాల్ యందు సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని, ఎన్నికల సంఘం సూచించిన నిబంధనల మేరకు 14 టేబుల్స్ పైన లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుందని,అదనంగా పోస్టల్ బ్యాలెట్ ను లెక్కించడానికి ప్రతి 500 పోస్టర్ బ్యాలెట్స్ కు ఒక కౌంటింగ్ టేబుల్ ఏర్పాటు ఉంటుందని, ప్రతి ఒక టేబుల్ కు ఒక కౌంటింగ్ ఏజెంట్ ఉంటారని,వారికి ఆర్ ఓ ద్వారా గుర్తింపు కార్డ్ లు అందజేయడం జరిగిందని, పోలింగ్ ఏజెంట్స్ ,సిబ్బంది కి వేరు వేరు ప్రవేశ ద్వారాల నుండి అనుమతించ బడునని,జిల్లాలోని 3 నియోజకవర్గాల ఓట్ల కౌంటింగ్ కోసం సుమారు 250 మంది అధికారులు విధి నిర్వహణలో ఉంటారని, ప్రతి టేబుల్ కు ఒక సూక్ష్మ పరిశీలకుడు, ఒక కౌంటింగ్ సూపర్ వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్ ఉంటారని అన్నారు. సెక్యూరిటీ పరిశీలన అనంతరం ఉ 7 గం.లకు లోపలికి అనుమతించ బడతారని, ఆబ్జార్వర్, ఆర్ ఓ లు తప్ప ఎవరికీ కౌంటింగ్ హల్ లోకి మొబైల్ ఫోన్ అనుమతి ఉండదని, బయట ప్రత్యేకం గా ఏర్పాటు చేసిన మొబైల్ ఫోన్ డిపాజిట్ కౌంటర్ వద్ద అందజేసి లోపలికి రావాల్సి ఉంటుందని, పెన్ పెన్సిల్ పేపర్ తప్ప ఏమి కుడా కౌంటింగ్ సెంటర్ లోకి అనుమతించ బడవని, భద్రత కు సంబంధించి పోలీస్ వారి సహకారం తో మూడు అంచెల భద్రత ఏర్పాటు చేయబడిందని తొలి అంచెలో భాగం గా కార్లు,వాహనాలు అక్కడే పార్క్ చేయాల్సి ఉంటుందని, రెండవ అంచేలో స్టేట్ ఆర్మడ్ ఫోర్స్ (రాష్ట్ర బలగాలు) ఏర్పాటు ఉంటుందని,ఇక సెల్ ఫోన్ ఉందా లేదా తనిఖీ జరుగుతుందని ఎలాంటి వస్తువులు వెంట తీసుకువెళ్లడం లేదు అని ధృవీకరణ జరిగిన తర్వాతే అనుమతిస్తారని ,మూడో ఆంచెలో కేంద్ర బలగాలు (సెంట్రల్ రిజర్వ్ ఫోర్స్) వారు కూడా తనిఖీ చేసిన తర్వాత లోపలికి అనుమతించ బడుతారని అన్నారు. ఉ.6 గం.లకు ఆబ్జార్వర్, అభ్యర్థుల సమక్షం లో స్ట్రాంగ్ రూం తెరవడం జరుగుతుందని, ఉ.8 గం.లకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు మొదలవుతుందని, తదుపరి తొలి రౌండ్ లెక్కింపు ప్రారంభం అవుతుందని,అనంతరం రౌండ్ ల వారిగా లెక్కింపు జరుగుతూ ఫలితాలు ఆర్ ఓ ధృవీకరణ (సంతకం) ద్వారా మీడియా కు అందజేయబడతాయని, జిల్లా పరిధి లోని నర్సంపేట 21 రౌండ్ లు, వర్ధన్న పేట 20 రౌండ్లు, వరంగల్ (తూర్పు) నియోజక వర్గానికి 17 రౌండ్ ల లెక్కింపు జరుగుతుందని ఈ సందర్భం గా కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్ధ నిర్వహణకు తగు సూచనలు చేశారు.అంతకుముందు సాధారణ ఎన్నికల పరిశీలకులు ఎస్. షణ్మగ రాజన్ నర్సంపేట, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో కౌంటింగ్ ఏర్పాట్ల ప్రక్రియను పరిశీలించారు.కలెక్టర్ వెంట ఆర్ ఓ లు షేక్ రిజవ్వాన్ బాషా, అశ్విని తానాజీ వాఖెడే, కృష్ణ వేణి, ఏ ఆర్ ఓ లు , నోడల్ అధికారులు ఎన్నికల అధికారులు, తదితరులు ఉన్నారు.






# ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం...

## ములుగులో తొలిసారి కౌంటింగ్ సెంటర్ ఏర్పాటు
## లెక్కింపు ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్

**ములుగు, డిసెంబర్ 02, (మరో ఉదయం):**

అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో ఆదివారం ప్రారంభం కానుంది. ములుగు జిల్లాలో ఎన్నికల కౌంటింగ్ ప్రారంభించడం ఇదే మొట్టమొదటిసారి. 1952లో ములుగు నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి 2014 వరకు ఉమ్మడి జిల్లా కేంద్రమైన వరంగల్ లోనే ఓట్ల లెక్కింపు ప్రక్రియను అధికారులు చేపట్టారు. జిల్లాల విభజన తర్వాత 2014లో భూపాలపల్లి జిల్లా పరిధిలో ములుగు ఉండడంతో 2018లో భూపాలపల్లిలో కౌంటింగ్ ను ఏర్పాటు చేశారు. అయితే ములుగు జిల్లా కావడంతో తొలిసారిగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ కలెక్టరేట్ ఆవరణలో చేసేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదాం పక్కన ములుగు అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ ఏర్పాట్లను శనివారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి స్వయంగా పరిశీలించారు. కౌంటింగ్ రోజున ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, ఓట్ల లెక్కింపు ప్రక్రియను సమీక్షించుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు కలెక్టర్ సూచించారు.





## కొత్త గూడ మండలంలో 144 సెక్షన్
### -పోలీస్ నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తాం.
### -అనుమతితోనే సంబరాలు చేసుకోవాలి -కొత్తగూడ ఎస్ఐ సిహెచ్ నగేష్

**కొత్త గూడ,డిసెంబర్ 02, (మరో ఉదయం):**

పోలీస్ నిబంధనలు అతిక్రమించి సంబరాలు చేసుకున్న బాణాసంచగాల్సిన ర్యాలీ తీసిన కేసులు నమోదు చేస్తామని కొత్త గూడ,ఎస్, ఐ, సిహెచ్ నగేష్, హెచ్చరించారు. శనివారం, కొత్త గూడ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశములో మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండలమంతా 144 సెక్షన్ విధించబడినది అన్ని రాజకీయ పార్టీల నాయకులు గెలుపు ఓటములు సహజంగా తీసుకోవాలని ఎస్, ఐ నగేష్ అన్నారు. గెలిచినవారు వారి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాలు వారి అనుచరులు ఎవరైనా గుంపులుగా ర్యాలీ తీసిన,బాణాసంచ కాల్చిన, నినాదాలు చేసిన కేసులు నమోదు చేస్తామన్నారు. 144 సెక్షన్ ఉ న్నందుకు కారణంగా నలుగురు కంటే ఎక్కువ ఉండకూడదు అన్నారు. 24 గంటల అనంతరం పోలీస్ పర్మిషన్ తీసుకొని ర్యాలీలు సంబరాలు నిర్వహించుకోవచ్చు అన్నారు. అప్పటివరకు ఎవరు నిబంధనలకు వ్యతిరేకంగా ఎలాంటి సంబరాలు చేసుకోవద్దన్నారు. రూల్స్ అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకుంటామని ఎస్ఐ సిహెచ్ నగేష్ అన్నారు.



## పోలీస్ నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తాం
### ఆత్మకూరు సిఐ రవిరాజు....

**ఆత్మకూరు డిసెంబర్ 02, (మరో ఉదయం):**

పోలీస్ నిబంధనలు అతిక్రమించి సంబరాలు చేసుకున్న బాణాసంచగాల్సిన ర్యాలీ తీసిన కేసులు నమోదు చేస్తామని ఆత్మకూరు సిఐ రవిరాజ్ హెచ్చరించారు. శనివారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశములో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండలమంతా 144 సెక్షన్ విధించబడినది అన్ని రాజకీయ పార్టీల నాయకులు గెలుపు ఓటములు సహజంగా తీసుకోవాలని సీఐ రవిరాజు అన్నారు. గెలిచినవారు వారి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాలు వారి అనుచరులు ఎవరైనా గుంపులుగా ర్యాలీ తీసిన,బాణాసంచ కాల్చిన, నినాదాలు చేసిన కేసులు నమోదు చేస్తామన్నారు. 144 సెక్షన్ ఉన్నందుకు కారణంగా నలుగురు కంటే ఎక్కువ ఉండకూడదు అన్నారు. 24 గంటల అనంతరం పోలీస్ పర్మిషన్ తీసుకొని ర్యాలీలు సంబరాలు నిర్వహించుకోవచ్చు అన్నారు. అప్పటివరకు ఎవరు నిబంధనలకు వ్యతిరేకంగా ఎలాంటి  సంబరాలు చేసుకోవద్దన్నారు. రూల్స్ అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకుంటామని అన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిని కలుస్తున్న ప్రజాప్రతినిధులు...

**రేగొండ,డిసెంబర్ 02, (మరో ఉదయం):**

భూపాలపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు ను ఎన్నికల కౌంటింగ్ ముందు సాయంత్రం నుంచి రేగొండ మండల ప్రజా ప్రతినిధులు, అప్పటి బిఆర్ఎస్ పార్టీకి రాజనామా చేసి కాంగ్రెస్ లో చేరిన ఎంపీపీ పున్నం లక్ష్మి రవి (భర్త), జగ్గయ్యపేట ఎంపీటీసీ దుగ్యాల సునీత రాజేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి పట్టే%శీ% శంకర్ తదితరులు శనివారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో కలిసి కంగ్రాజులేషన్ చెప్పారు. నవంబర్ 30న జరిగిన పోలింగ్ సరళి గురించి వారు సత్యనారాయణరావుకు వివరించి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి  సత్యనారాయణ రావు మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమని, గెలిచినా ఓడిన  పార్టీ అభివృద్ధికి నిరంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలసికట్టుగా అభివృద్ధికి పాటుపడాలని ఆయన సూచించారు. కౌంటింగ్ రోజున ఎవరు రెచ్చగొట్టిన సహనం పాటించాలని సత్తన్న వారికి హిత బోధ చేశారు. వారు ముందుగానే సత్తన్న గెలుపు ఖాయంగా భావించి, అభినందనలు తెలియజేసేందుకు వెళ్లామని ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు.

## మండలంలో144 సెక్షన్

**ఖానాపురం డిసెంబర్ 02, (మరో ఉదయం):**

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆదివారం వెలువడునున్న సందర్భంగా ఖానాపురం మండలంలో 144 సెక్షన్ అమ్ములు ఉందని ఎస్సై బొంగు మాధవ్ తెలిపారు,ఈ సందర్భంగా ఎలాంటి అవా%శీ%చనీయా ఘటనలు జరగకుండా ఉండేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మార్గదర్శకాలకు అనుగుణంగా మండలంలో144 సెక్షన్ విధించబడినది, కావున ర్యాలీలు డీజీలు బాణసంచాలు పేల్చడం నలుగురు కంటే ఎక్కువమంది గుమ్మిగుడడంనిషేధించబడింది,24గంటల తర్వాత పర్మిషన్ తీసుకొని సంబరాలు చేసుకోవాలని ఎస్సై బొంగు మాధ వ్ గౌడ్ తెలిపారు